## బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి..

# అభివృద్ధికి బాటలు వేయండి

**ఎంపీ నామా నాగేశ్వరరావు**

అశ్వారావుపేట, అక్టోబర్ 29: వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టి ప్రజలు అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయకపురంలో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యలతో సహవాసం చేశారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారన్నారు. రాష్ట్రం వస్తే చిమ్మ చీకట్లేనని నాటి ఆంధ్రా పాలకులు అవహేళన చేశారని గుర్తుచేశారు. కానీ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఏమీ చేయలేదని మండిపడ్డారు. నాడు కరువు కాటకాలు ఉండేవని, ప్రజలు బతుకు దెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాకే రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకే సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ రావు జోగేశ్వరరావు, జడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, బీఆర్‌ఎస్ నాయకులు డీకేఎం మహీపాల్, కోటగిరి సీతా రామస్వామి, యూఎస్ ప్రకాశ్‌రావు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు లీలాప్రసాద్, జుజ్జూరు వెంకన్నబాబు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, మారుతి లలిత, పొడియం సత్యవతి, నారం రాజశేఖర్, నార్లపాటి రాములు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎంపీ నామా

**సీఎం కేసీఆర్ సహకారంతో 'పేట' అభివృద్ధి:**

**- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేపినట్లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. గృహలక్ష్మి ద్వారా గూడు లేని పేదలకు ఆర్థిక భరోసా దొరికిందన్నారు. పార్టీ క్యాడర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. నియోజకవర్గంలో 10 వేల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మండలంలోని తిరుమలకుంట, తిరుమలకుంట కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి, అనీల్, మడకం నాగులు ఆదివారం ఎంపీ నామా, ఎమ్మెల్యే మెచ్చా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి ఎంపీ పార్టీలోకి ఆహ్వానించారు.

## అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు
- 80 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్, అక్టోబర్ 29: నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. పినపాక పట్టీనగర్, మోరంపల్లి బంజరలో పలు పార్టీలకు చెందిన 80 కుటుంబాలు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ప్రభుత్వ విప్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ పార్టీ మ్యానిఫెస్టోను సిద్ధం చేశారన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ బీఆర్‌ఎస్ గెలుపు తథ్యమన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో గెలవగానే హామీని అమలు చేస్తారన్నారు. దళితబంధు అందని వారు నిరాశ పడొద్దన్నారు. ఎన్నికల గెలిచిన తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, నాయకులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, రామ కొండారెడ్డి, తోటమళ్ల భిక్షం, చేతుల పెద్ద వీర్రాజు, బత్తుల కొండారెడ్డి, ఖగేందర్‌రెడ్డి, కురుకుంట్ల చిన్నపరెడ్డి, రామిరెడ్డి, బండారు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. ఎన్నికల్లో గెలిపించండి

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా**

చుంచుపల్లి, అక్టోబర్ 29: 'మీకు నేను అండగా ఉంటా. ఎవరూ అధైర్యపడొద్దు. ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తా..' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ కార్మికవాడల్లో పర్యటించారు. తొలుత రుద్రంపూర్ శ్రీసీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రంపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. సింగరేణీయులు వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా

## బీఆర్‌ఎస్‌తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్సీ తాతా మధు**


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ

పర్ణశాల, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ అన్నారు. దుమ్ముగూడెం మండలం సీతానగరంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్‌ఎస్సే అధికారంలోకి వస్తుందన్నారు. భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావును గెలిపించుకుందామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఏనాడూ గ్రామాల్లో పర్యటించలేదన్నారు. తెల్లం వెంకట్రావును గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి బాటపడతాయన్నారు. అనంతరం పార్టీలో చేరిన 150 మందికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సమావేశంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు కణితి రాముడు, మట్టా వెంకటేశ్వరరావు, సోడి తిరుపతిరావు, అల్లాడి వెంకటేశ్, గంగరాజు, కొత్తూరు సీతారామారావు, కామేశ్, బుజ్జి, కణితి లక్ష్మణ్, జై సింహా, ఉబ్బ వేణు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు..

# ఆరు అబద్ధాలు

**బీఆర్‌ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు**

మధిర, అక్టోబర్ 29: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలని బీఆర్‌ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లేనన్నారు. ఆదివారం ఆయన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మధిర పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు సొంత పదవుల మీదే ఆలోచన అని మండిపడ్డారు. మరోసారి ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడుతుందన్నారు. ఆరు గ్యారెంటీల స్కీములతో కాంగ్రెస్ పారీ నాయకులు ప్రజల మధ్యకు వస్తారన్నారు. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా తనకు సీఎం కేసీఆర్ బాధ్యతలు అప్పగించారని, ఒకవైపు ఆ పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు మధిర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురికి గులాబీ కండువాలు కప్పి కమల్‌రాజు పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో పార్టీ నాయకులు శీలం విద్యాలత, అరిగె శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కరివేద సుధాకర్, యన్నంశెట్టి అప్పారావు, బిక్కి కృష్ణప్రసాద్, గుగులోతు కృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన

# ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే..

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు హరిప్రియ**

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బానోతు హరిప్రియానాయక్ అన్నారు. ఆదివారం ఆమె మండల పరిధిలోని కొమరారం, పోలారం, మర్రిగూడెం తదితర పంచాయతీల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువ మంది పోడు పట్టాలు తీసుకున్న నియోజకవర్గాల్లో ఇల్లెందు ఒకటన్నారు. సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. అనంతరం పోలారం పంచాయతీ పరిధిలోని సీత్లాతండాలో న్యూడెమోక్రసీ (ప్రజాపంథా)కు చెందిన బీఆర్‌ఎస్‌లో చేరిన 30 కుటుంబాలు, టేకులపల్లి మండలం గొల్లపల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర పార్టీలకు చెందిన 200 మందికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, నాయకులు ఘాజీ, చింటు, హనుమ, కమల, కవిత, మల్సూర్, లష్కర్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు



సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616